## కృత్తిక నక్షత్రము

కృత్తిక నక్షత్రము మొదటి పాదము మేష రాశి యందు, మరియు 2,3,4, పాదములు వృషభ రాశి యందు కలవు.

| | |
|---|---|
| మేషరాశి యందు : | మొదటి పాదము 16. 40 నుంచి 30. 00 - అ |
| వృషభ రాశి యందు : | రెండవపాదము 0. 00 నుంచి 3. 40 - ఈ |
| | మూడవ పాదము 3. 20 నుంచి 6. 40 - ఊ |
| | నాలుగవ పాదము 6. 40 నుంచి 10. 00 - ఏ |

2. గణము : రాక్షస
3. నాడి : అంత్య
4. యోని : మేక
5. : రజ్జు : ఉదర
6. నక్షత్రము: : సవ్య
7. జాతి : స్త్రీ
8. ఒకటవ పాదములో జన్మించిన వారికి రాష్యాధిపతి - కుజుడు,
   2, 3, 4 పాదములలో జన్మించిన వారికి రాష్యాధిపతి శుక్రుడు.
9. స్థితి : శ్లేష్మ
10. జపసంఖ్య : 6, 000
11. నవధాన్యాలు : గోధుమలు
12. నక్షత్రాధిపతి : అగ్ని
13. త్యాజ్యము : 30 ఘడియలు అనగా 12-00 గంటలు
14. ముఖము : అదో
15. ఇష్ట దేవత : ఈశ్వర
16. అదృష్ట నక్షత్రము : శ్రవణ
17. వ్యతిరేక నక్షత్రము: : జ్యేష్ట

sakalapoojalu

18. వేద నక్షత్రములు : ఆశ్లేష విశాఖ

19. దరించ వలసిన రుద్రాక్ష : ఏకముఖి లేక ద్వాదశ ముఖి

20. అదృష్ట దిశ : తూర్పు (మొదటిపాదము), దక్షిణము (2,3,4)

21. అదృష్ట వారము : గురువారము (మొదటిపాదము), శనివారము (2,3,4)

22. అదృష్ట రంగు : తెలుపు (మొదటిపాదము), ఆకుపచ్చ(2,3,4)

23. దరించ వలసిన ఉంగరపు రాయి : పుష్యరాగము, ఇంద్రనీలము (2,3,4)

24. వర్ణం : క్షత్రియ (మొదటిపాదము), వైశ్య(2,3,4)

25. శుభ నక్షత్రములు: మొదటి పాదమునకు - అశ్విని, భరణి, ఆరుద్ర, ఉత్తర, హస్త, స్వాతి, ఉత్తరాషాడ, శ్రవణం, శతభిషము

26. శుభ నక్షత్రములు: 2,3,4 పాదములకు - రోహిణి, పుష్యమి, స్వాతి, అనూరాధ, శ్రవణం, శతభిష, ఉత్తరాభాద్ర

28. అశుభ నక్షత్రములు: మొదటి పాదమునకు - పుష్యమి, ఆశ్లేష మఖ, పుబ్బ, అనూరాధ, జ్యేష్ట, మూల, ఉత్తరాభాద్ర, రేవతి

29. అశుభ నక్షత్రములు: 2,3,4 పాదములకు - అశ్విని భరణి, పునర్వసు, మఖ, పుబ్బ, జ్యేష్ట, మూల, పూర్వాషాడ

## కృత్తిక నక్షత్రమున వివిధ పాదములందు జన్మించిన దోషములు

1, 2, 4 పాదములలో జన్మించిన వారికి దోషము లేదు. 3వ పాదములో పురుష జనమైన శిశువునకు, తండ్రికిని, స్త్రీ జనమైన శిశువునకు, తల్లికి దొశము. కృత్తిక నక్షత్రమున జన్మించిన వారికి మంచి ముఖ వర్చస్సు, న్యాయ శాస్త్రము తెలిసిన వాడు, సమర్ధుడు, గంభీర స్వభావము, ప్రజాపాలకుడు అభిమాని అగును. వయస్సు గడచిన కొద్ది భాగ్యవంతుడు అగును. వీరి సంతానము అదృష్ట వంతులు అగుదురు. గూడ మనస్సు గలవారు, రహస్య వర్తులుగా వుందురు. భాగస్వామికి వశులై వుందురు.సంఘములో గౌరవ మర్యాదలు పొందుదురు. శత్రు వర్గము ఎక్కువగా ఉన్నను జీవితములో ధైర్యముగా ముందుకు వెళ్ళుదురు. సూక్ష్మ బుద్ధి కలవారు. భోజన ప్రియులు, వేదాంత పురాణము లందు నమ్మకము తక్కువ, స్త్రీలు అయినచో తక్కువగా మాట్లా డుదురు ఒంటరి స్వభావము గలవారు, ఇతరులతో చనువు తక్కువ.

స్త్రీలు మంచి కీర్తివంతురాలు, తేజోవతి, కోపము అధికము, శ్లేష్మ తత్వ శరీరము, గాభీర్య వంతురాలు, అభిమాన వతురాలు అగును.

ఈ నక్షత్రము నందు జన్మించిన వారికి హెూమ శాంతి, నక్షత్ర జపం, దానము, ముఖావలోకనము జరిపించావలెను. ఈ నక్షత్రమున పుట్టిన వారికి ఇదే నక్షత్రము వారితో వివాహము పనికి రాదు. కృత్తిక నక్షత్రము నందు జన్మించిన స్త్రీకి ఆశ్లేష విశాఖ యందు జన్మించిన పురుషునితో వివాహము కూడదు. ఈ నక్షత్రము పార్శ్వనాడి అయినను వివాహమందు దోషము లేదు.

Sakalapoojalu